క్లుప్తంగా

సీతారామాలయంలో పూజలు



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలేం పంచాయతీ దుప్పలవలస అర్బన్ హౌసింగ్ కాలనీలో శుక్ర వారం కోదండ సీతారామ ఆలయం ప్రతిష్టా పన నిర్వహించారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కు మార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ యాజమాన్య సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

2న సర్వసభ్య సమావేశం

రణస్థలం: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మే 2న నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పిన్నింటి రజిని అధ్యక్షతన రణస్థలం మండల పరిషత్ సమా వేశ మందిరంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొ న్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు విధిగా హాజరుకావాలని కోరారు.

ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలో కళ్యాణ వేంకటేశ్వర దేవస్థానం 14వ వార్షిక బ్రహ్మోత్సవాల సంద ర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శ్రీకూర్మం దేవస్థానం ఆలయ అర్చకులు నల్ల దాసుబాబు, వరదాచారులు, కులశేఖరుడు, ఆలయ అర్చకులు బూరాడ కృ ష్ణామాచార్యులు ఆధ్వర్యంలో విశ్వక్సేనపూజ, ధ్వజారాహోన పూజలు చేశారు. శనివారం ఉదయం విశేష హోమాలు, సాయంత్రం కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం చక్ర స్నానం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్య క్షులు లోకనాథం నందికేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులు మర్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు నామినేషన్ల తిరస్కరణ

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థులుగా వేసిన ఐదుగురు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి తెలిపారు. శుక్ర వారం రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన జరిగింది. 17 మంది అభ్యర్థులు 28 నామినేషన్లు దాఖలు చేయగా అందులో 12మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. ప్రత్యామ్నాయ అభ్యర్థులు, 25 ఏళ్ల వయస్సు లోపల ఉన్న నేతల ఈశ్వరరావు నామినేషన్లు తిరస్కరించినట్లు చెప్పారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



పెంట గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ మధుసూదనరావు

జి.సిగడాం : గ్రామాల్లో శాంతిభద్రతలకు భం గం కలిగించినా, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిం చినా కేసులు తప్పవని ఎస్ఐ వై.మధుసూదన రావు అన్నారు. శుక్రవారం పెంట గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బం దోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల నేపథ్యంలో సీసీ కెమెరాలు అమర్చుతున్నా మని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఓట్లు కోసం ప్రజలను మభ్యపెట్టే వారిపై చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామకృష్ణ, ఎం .శ్రీనివాసరావు, ఎం.నారాయణరావు, పి.పాపి నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

శ్రీకాకుళం అర్బన్: ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్–2024 ఫలితాలలో శ్రీకాకుళంలోని కాకినాడ ఆదిత్య జూనియర్ కళాశాల విద్యా ర్థులు భమిడిపాటి స్వర్ణశ్రీ ఆలిండియా స్థాయిలో 1467వ ర్యాంక్, మాతా ప్రవల్లిక 1750వ ర్యాంక్‌తో జిల్లాలో మొదటిస్థానంలో నిలిచినట్లు కాలేజీ సెక్రటరీ ఎంఎన్‌కే దీపక్‌రెడ్డి తెలిపారు. వీరితో పాటు జర్జాన రాజ్‌గిరీష్ 2392, జర్జాన రాజ్‌గౌతమ్ 3324, చింతగాడ దివ్యశ్రీ 6219, పెద్దిన శరణ్య 8505, దివ్యాంక పాండే, కోటిపల్లి అమృత 25144, పట్నా యకుని ప్రవీణ్‌కుమార్ 26853, సారిపల్లి జాబిల్లి 43029వ ర్యాంక్ సాధించినట్లు వివరిం చారు. వీరితో పాటు 33 మంది విద్యార్థులు జేఈఈ– అడ్వాన్స్‌డు ఎగ్జామ్‌కు క్వాలిఫై అయ్యారని డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్ ఎం.ఢిల్లీశ్వరరావు, సిబ్బంది శుక్రవారం అభినందించారు.



యంత్ర సాయం.. పండగలా వ్యవసాయం

- జిల్లాలో 291 యంత్ర సేవా పరికరాలు అందజేత
- రాయితీపై ట్రాక్టర్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు
- ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 లక్షల నుంచి రూ.4లక్షల వరకు రాయితీ

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ):



వ్యవసాయం దండగ అంటూ సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబే అప్పట్లో వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్టే తెలుగుదేశం పాలనలో అన్నీ రైతు వ్యతిరేక నిర్ణయాలే ఉండేవి. అడపాదడపా కొన్ని పథకాలు అమలు చేసినా అందులోనూ అక్ర మాలే. నిజమైన రైతులకు న్యాయం జరిగేది కాదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక పరిస్థితి మారింది. అన్నదాత సంక్షేమమే లక్ష్యంగా పారదర్శ కంగా పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పం డగా చేశారు. అలాంటి పథకాల్లో డాక్టర్ వైఎస్సార్ యంత్రా సేవా పథకం ఒకటి. సాగు వ్యయం కట్టడి చేయడమే లక్ష్యంగా అర్హులైన రైతులకు రాయితీపై ట్రాక్టర్లు, యాంత్రీకరణ పరికరాలు అందజేసి సేద్య కారులకు సాయంగా నిలిచారు. టీడీపీ హయాంలో రైతు రథాల పేరిట కోట్లాది రూపాయల కుంభ కోణం చేసి తెలుగు తమ్ముళ్లు జేబులు నింపు కున్నారు. ఈ పరిస్థితికి స్వస్తి పలికి పారదర్శకంగా యంత్రపరికరాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో సాగుసలహా కమిటీలు ఏర్పాటు చేసి ఒక్కో గ్రూప్‌కు అన్ని రకాల రాయితీ లతో వ్యవసాయాంత్రీకరణాలు, రుణాలు అందిం చి ప్రోత్సాహమందించారు.

పథకం అమలు ఇలా..

డాక్టర్ వై.ఎస్.ఆర్. యంత్ర సేవా పథకం కింద మొత్తం 505 ట్రాక్టర్లు, 57 కంబైన్డ్ హార్వెస్టర్స్‌ను రైతులకు అందించారు. వరికోత, నూర్పిడి యం త్రాలను 40 శాతం రాయితీపై పంపిణీ చేశారు. ఒక్కో ట్రాక్టర్‌కు హార్స్‌పవర్ బట్టి రూ.2లక్షల నుం చి రూ.4లక్షల వరకు రాయితీ అందించారు. వరికోత, నూర్పిడి యంత్రానికి రూ.8.80 లక్షల రాయితీ వర్తింపజేశారు. ఐదురుగు చొప్పున ఉన్న గ్రూప్‌కి వ్యవసాయాంత్రీకరణాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీ పోగా మిగిలిన సొమ్మును డీసీసీబీ బ్యాంక్ ద్వారా రుణం అందించారు. తీసు కున్న రుణాన్ని మూడు నెలలకోసారి గానీ, ఆరు నెలలకోసారి గానీ చెల్లించే అవకాశం కల్పించారు.



ఈ చిత్రంలో ఉన్న రైతు పేరు జలమాన హరికృష్ణ. పాతపట్నం మండలం పెద్ద లోగిడి గ్రామం. వ్యవ సాయం గిట్టుబాటు కాకపో వడంతో వలస వెళ్లిపోదామ నుకున్నారు. ఈ సమయం లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పాలిట దేవుడిలా మారి వ్యవసాయాంత్రీకర ణాలు రాయితీపై ఇచ్చేం దుకు ముందుకొచ్చి బ్యాంకు రుణం సైతం అం దించేందుకు అవకాశాన్ని కల్పించారు. దీంతో రూ.10లక్షల విలువైన ట్రాక్టర్‌ను రూ.5లక్షలు బ్యాంకు రుణం, రూ.4లక్షలు సబ్సిడీ, లక్ష సొంత డబ్బులు పెట్టి తీసుకున్నారు. ఇప్పుడు తన వ్యవ సాయ పనులు చేసుకోవడంతో పాటు గ్రామంలో మిగతా రైతులకు అద్దెకు ఇస్తూ ప్రతి నెలా మంచి ఆదాయం పొందుతున్నారు.

సంవత్సరం	సీహెచ్‌సీ గ్రూపులు	రాయితీ (లక్షల్లో)
2021-2022	325 ఆర్‌బీకే స్థాయి+ 35క్లస్టర్‌స్థాయి	రూ.1323.52
2022-2023	306 ఆర్‌బికేస్థాయి+ 22 క్లస్టర్ స్థాయి	రూ.1294.537

పారదర్శకంగా..



గతంలో వ్యవసాయ యంత్రపరికరాలు అద్దెకు తీసుకురావాల్సి వచ్చేది. వేలాది రూపాయలు ఖర్చయినా లాభం వచ్చేది కాదు. తెలుగుదేశం జెండా మోసినవారికే రైతురథాలు అందించారు. ఈ ప్రభుత్వంలో అలా కాకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి రైతుకు వ్యవసాయాంత్రీకరణ పరికరాలు అందించారు. వ్యవసాయం దండుగ కాదు పండుగ అని నిరూపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి జీవితకాలం రుణపడి ఉం టాం.

– తమ్మినాన రామయ్య, సీతాపురం, వజ్రపుకొత్తూరు మండలం

చిన్నారులకు శిక్షణ శిబిరం ప్రారంభం



మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో 40 రోజుల పాటు నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ చిన్నారులు వేసవి శిబిరాలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు నటు కుల మోహన్ మాట్లాడుతూ నెల రోజుల పాటు డ్రాయింగ్, క్రాఫ్ట్, కూచిపూడి నృత్యాలపై శిక్షణ ఉం టుందని చెప్పారు. కార్యక్రమంలో రిటైర్డ్ సెట్‌శ్రీ సీఈఓ సురంగి మోహనరావు, ఇంటాక్ ప్రతినిధి కె.వి.జె.రాధాప్రసాద్, లయన్స్ క్లబ్ సెంట్రల్ ప్రతి నిధి దేవభూషణరావు, లాఫింగ్ క్లబ్ నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, బీఎంఎస్ పట్నాయక్, నిక్కు హరిసత్యనారాయణ, నృత్య దర్శకురాలు టి.నీరజ, సంగీత దర్శకులు పి.నాగేశ్వరరావు, మల్లేశ్వరరావు, దుర్గాప్రసాద్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



కల్యాణ వేడుక అనంతరం స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



పుణ్యపువీధిలో ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

జి.సిగడాం: మండల కేంద్రంలోని పట్టుశాలి వీధిలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. శ్రీరామసేవా సంఘం అధ్యక్షుడు జల్లేప ల్లి శ్రీనివాసరావు, శానాధిపతి దున్నా నారాయణ రావు, కార్యదర్శి దండా నాగభూషణరావు ఆధ్వ ర్యంలో కోరుకొండ కోటేశ్వరావు, జయలక్ష్మి దం పతుల సమక్షంలో వేద పండితులు కల్యాణం, పట్టాభిషేక వేడుకలను శాస్త్రోక్తంగా జరిపించారు. మధ్యాహ్నం మూడు వేల మందికి అన్నదానం నిర్వ హించారు. సాయంత్రం ఊరేగింపు వేడుక జరిగిం ది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని పుణ్యపు వీధిలో సీతారామచంద్రమూర్తి సహిత సువత్సల ఆంజ నేయ స్వామి ఆలయంలో సీతారాములు కల్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ముం దుగా ఉత్సవమూర్తులను 108 కలశాలతో భజన బృందాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భద్రాచలంలో ఉన్న సీతారాముల విగ్రహాల నమూ నాలో ప్రతిష్టించిన మూర్తులకు కల్యాణం జరిపిం చారు. కార్యక్రమంలో అరసవిల్లి ఆలయ అర్చకులు మేతింటి హరిబాబు, వేదపండితులు, ఆలయ ధర్మ కర్త ముక్కాల కొండబాబు, సుంకరి కృష్ణ, ఎం.రా మనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమాభివృద్ధి



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న మామిడి శ్రీకాంత్



శ్రీకాకుళం రూరల్: శిలగాం సింగువలసలో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన గజలక్ష్మి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ సీపీతోనే సం క్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావును మళ్లీ గెలిపిం చుకుందామని తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. శ్రీకాకుళం నగరం లోని విశాఖ–ఏ కాలనీ, ఆర్టీసీ కాలనీ, వెంకటేశ్వర నగర్‌కాలనీలో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే భవిష్యత్‌తరాలకు మేలు కలుగుతుం దన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మంత్రి ధర్మాన ప్రసాదరావు సతీమణి గజలక్ష్మి శుక్రవారం రూరల్ మండలం శిలగాం సింగువలసలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలి పించాలని కోరారు.

సంతోషిమాతకు ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సం తోషిమాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో తెల్లవారు జామున మూలవిరాట్టుకు నమక చమక సహిత పంచ సూక్తాలతో అభిషేకాలు చేశారు. అనం తరం అమ్మవారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్యనగర్ కాలనీలో విద్యుత్ సమస్య

అరసవల్లి: అరసవల్లి ఆదిత్యనగర్ కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయాల పరిస్థితులు మళ్లీ మొదటికొచ్చాయి. సుమారు 700 పైగా నివాసాలున్న ఈ కాలనీలో విద్యుత్ వినియో గాన్ని దృష్టిలో ఉంచుకుని అదనంగా 100 కె.వి.ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అప్పట్లో విద్యుత్ అధికారులు నిర్ణయించిన సంగతి తెలి సిందే. అయితే ఇక్కడ కాకుండా తాను నివాస ముంటున్న, కేవలం 18 ఇళ్లతో కొత్తగా ఏర్పాటైన లక్ష్మీ నగర్ కాలనీలో డి–1 ఏఈ కమ ల్‌హాసన్ నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫా ర్మర్ ఏర్పాటు చేసుకోవడం గతేడాది సంచలన మైంది. దీనిపై అప్పట్లో స్థానికులు ఆందోళన వ్యక్తం చేయడంతో డిస్కం జీఎం చలపతిరావు విచారణ చేపట్టారు. ఈక్రమంలో వెంటనే మరో 100 కె.వి.ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో ఈ వ్యవహారానికి తాత్కాలిక బ్రేక్ పడింది. అయితే ఏడాది గడి చినా కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయకపో వడంతో విద్యుత్ అంతరాయాలు మళ్లీ ప్రారం భమయ్యాయి. గత కొద్ది రోజులుగా రాత్రి వేళల్లో విద్యుత్ వినియోగం పెరగడంతో గం టల సమయం విద్యుత్ సరఫరా నిలిచిపోతోం ది. తక్షణమే 100 కె.వి.ట్రాన్స్‌ఫార్మర్‌ను కాల నీలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నేడు సత్కార సభ

శ్రీకాకుళం కల్చరల్: ప్రముఖ హార్మోనియం కళా కారుడు, విశ్రాంత ఇంజినీర్ బి.ఏ.మోహన రావు 75వ పుట్టిన రోజు సందర్భంగా శని వారం బాపూజీ కళామందిర్‌లో పౌరాణిక నటుడు షణ్ముఖ ఆంజనేయరాజు కుమారుడు విజయకుమార్ రాజుకు రజత మకుటంతో సత్కరించి గంధర్వ బిరుదు ప్రదానం చేయ నున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలి పారు. అనంతరం పలు పౌరాణిక నాటక ప్రద ర్శనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో.. ప్రతి కుటుంబానికీ మేలు



ఎచ్చెర్ల : కుంకాంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- ఎన్నికల ప్రచారంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్



జి.సిగడాం: పెంట గ్రామ ఓటర్లతో మాట్లాడుతున్న పరిమళ, శ్రీదేవి



రణస్థలం: జె.ఆర్.పురంలోని ఇంటింటా ప్రచారంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు



ప్రచారానికి హాజరైన తోటపాలెం గ్రామస్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో అర్హత గల ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండలం తోటపాలేం, కొత్తపే ట, కొంగరాం, ముద్దాడ, భగీరథపురం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఓటరు గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలన పోల్చి చూడాలని కోరారు. జన్మభూమి కమిటీల పేరుతో వినాశన, విధ్వంశ పాలన టీడీపీ సాగిస్తే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ గ్రామ సచివాలయ వ్యవస్థ, గ్రామ వలంటీరు వ్యవస్థ ప్రారంభించి ఆదర్శ పాలన సాగించిం దని గుర్తు చేశారు. కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా అర్హులందరికీ నవరత్నాలు, ఇతర ప్రభుత్వ పథకాలు అందజేసినట్లు చెప్పారు. చం ద్రబాబు డ్వాక్రా రుణ మాఫీ, రైతు రుణమాఫీ వంటివి అమల్లో విఫలమై ఇప్పుడు సూపర్ సిక్స్ పేరుతో మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యు రాలు బల్లాడ హేమమాలిని రెడ్డి, పీఏసీఎస్ అధ్య క్షుడు సనపల నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, నాయకులు జరుగుళ్ల శంకరరావు, ఎన్ని ధనుంజయ్, బల్లాడ జనార్దన రెడ్డి, కళ్లేపల్ల తిరుపతిరావు, బొడ్డేపల్లి సుధాకర్, గురుగుబెల్లి నర్సింగరావు, గుండ రవి, నక్క కృ ష్ణమూర్తి, బెండు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారి టీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు కొత్తకుం కాం, పాతకుంకాం, గుల్రాలపాలేం, పెద్దకొత్తప ల్లి, చిన్నలింగాలవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతి నిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్య క్షుడు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, వైస్ ఎంపీపీలు, లుకలాపు శ్రీను, అలుపన రమణమ్మ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చాంద్ బాషా, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు జగ్గరోతు తవిటినాయుడు తదిత రులు పాల్గొన్నారు.

రణస్థలం: సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్‌సీపీ అజెండాగా పాలన సాగిందని రణస్థలం వైస్ ఎం పీపీ రాయపురెడ్డి భుజంగరావు అన్నారు. జె.ఆర్. పురం పంచాయతీ దన్నానపేటలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో జరిగిన మం చిని ప్రతి ఇంటికి వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జె.ఆ ర్.పురం సర్పంచ్ బవిరి రమణ, ఎంపీటీసీ ప్రతి నిధి పచ్చిగుళ్ల సాయిరాం, నాయకుల దన్నాన సీతారాం, పిన్నింటి సత్యంనాయుడు, ఇ తిరు పతిరాజు, టికె బ్రహ్మాజీ తదితరులు పాల్గొ న్నారు.

జి.సిగడాం: మండలంలోని మర్రివలస, నాగుల వలస, పెంట గ్రామాల్లో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ సతీమణి గొర్లె పరిమళ, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సతీమణి బెల్లాన శ్రీదేవి, ఎం పీపీ మీసాల సత్యవతి, మండల మహిళా కన్వీనర్ కంది రమాదేవి, గురాన మానస, సర్పం చులు పున్నాన సోనియా, బత్తుల స్వాతి, విక్రం కోటిబాబు, ఎంపీటీసీ మక్క శ్రీలతలు ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైఎస్సార్ సీపీని గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి, ఏజేసీ దోల వెంకటరమణ, మండల బూత్ కన్వీనర్ ఆబో తుల జగన్నాథం, పీఏసీఎస్ చైర్మన్లు బూరాడ చిన్నారావు, ఏర్నేన ప్రకాశరావు, పల్లేడ సన్యాసి రావు, నాయకులు బత్తుల వెంకట కృష్ణారావు, పున్నాన అక్కలనాయుడు, శ్రీనివాసరావు, బత్తుల చంద్ర, రామకృష్ణ, సురేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

రణస్థలం: బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతిగా ఉన్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించాలని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సతీమణి బెల్లాన శ్రీదేవి, ఎమ్మెల్యే కిరణ్ సతీమణి గొర్లె పరిమళ, రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజిని కోరారు. ఈ మేరకు కోష్ట పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. కాగా, బెల్లాన శ్రీదేవి కాలికు గాయమై ఇబ్బంది పడుతున్నా పార్టీపై ఉన్న మక్కువతో స్టాండ్ పట్టుకుని ప్రచారం నిర్వహించడం గమ నార్హం. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గురాన మానస, సర్పంచులు పిషిణి చిన్నంనాయుడు, పిషిణి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: కోష్టలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బెల్లాన శ్రీదేవి, గొర్లె పరిమళ, పిన్నింటి రజిని

టీడీపీ నేతల మాయమాటలు నమ్మవద్దు

గార: అన్ని హామీలు అమలు చేస్తామంటూ టీడీపీ నాయకులు మోసగించేందుకు వస్తుంటారని, వారిని నమ్మవద్దని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా శుక్రవారం కె.సైరిగాం పంచాయతీలో ఉపాధి హామీ పథకం వేతనదారు లతో మాట్లాడారు. చంద్రబాబు ఎలాగైనా గెలవా లన్న ఉద్దేశంతో అమలుకాని హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తారన్నారు. అధికారంలోకి వస్తే అమలు చేయకుండా డ్రామాలాడుతారని చెప్పారు. ఈ ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిరెడ్డి, మంత్రి ధర్మాన ప్రసాదరావుల హయాంలో జరిగిన అభి వృద్ధిని తెలియజేశారు. అర్హులైన వారందరికీ పథ కాలు అందించామన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘు రామ్, సర్పంచ్ రమణ, ఎంపీటీసీ పెదలాపు శ్రీరా ములు, యాళ్ల నారాయణమూర్తి, మండల యువ జన విభాగం అధ్యక్షుడు సూర్య, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు